# దానియేలు 1వ అధ్యాయము

1 యూదారాజగు యెహోయాకీము ఏలుబడిలో మూడవ సంవత్సరమున బబులోనురాజగు నెబుకద్నెజరు
యెరూషలేము మీదికి వచ్చి దాని ముట్టడివేయగా. 2 ప్రభువు యూదారాజగు యెహోయా కీమును దేవుని
మందిరములోని శేషించిన ఉపకరణములను, ఆ రాజు చేతి కప్పగించెను గనుక అతడు ఆవస్తువులను షీనారు
దేశములోని తన దేవతాలయమునకు తీసికినిపోయి తన దేవతాలయపు బొక్కసములో ఉంచెను. 3 రాజు అష్పెనజు
అను తన నపుంసకుల యధిపతిని పిలిపించి అతనికీలాగు ఆజ్ఞాపించెను 4- ఇశ్రాయేలీయుల
రాజవంశములలోముఖ్యులై, లోపములేని సౌందర్యమును సకల విద్యాప్రవీణతయు జ్ఞానమును గలిగి, తత్వజ్ఞానము
తెలిసినవారై రాజు నగరునందు నిలువదగిన కొందరు బాలురను రప్పించి, కల్దీయుల విద్యను భాషను వారికి
నేర్పుము. 5 మరియు రాజు తాను భుజించు ఆహారములో నుండియు తాను పానముచేయు ద్రాక్షారసములో
నుండియు అనుదినభాగమువారికి నియమించి, మూడు సంవత్సరములు వారిని పోషించి పిమ్మట వారిని తన
యెదుట నిలువబెట్టునట్లు ఆజ్ఞ ఇచ్చెను. 6 యూదులలో నుండి దానియేలు, హనన్యా, మిషాయేలు, అజర్యా
అనువారు వీరిలోనుండిరి. 7 నపుంసకుల యధిపతి దానియేలునకు బెల్తెషాజరు అనియు, హనన్యాకు షద్రకనియుచ
మిషాయేలునకు యేషాకనియు, అజ ర్యాకు అబేద్నెగో అనియు పేళ్లుపెట్టెను. 8 రాజు భుజించు భోజనమును
పానముచేయు ద్రాక్షారసమును పుచ్చుకొనకుండ సెలవిమ్మని నపుంసకుల యధిపతి వేడుకొనగా 9 దేవుడు
నపుంసకుల యధిపతి దృష్టికి దానియేలునకు కృపాకటాక్షమునొంద ననుగ్రహించెను గనుక నపుంసకుల యధిపతి
దానియేలుతో ఇట్లనెను10 - మీకు అన్నపానములను నియమించిన రాజగు నా యజమానునికి నేను
భయపడుచున్నాను;మీ ఈడు బాలుర ముఖములకంటె మీ ముఖములు కృశించినట్లు ఆయనకు కనబడనేల?
అట్లయితే మీరు రాజుచేత నాకు ప్రాణపాయము కలుగజేతురు. 11 నపుంసకుల యధిపతి దానియేలు, హనన్యా,
మిషాయేలు , అజర్యాఅనువారిమీద నియమించిన నియామకునితో దానియేలు ఇట్లనెను. 12 భోజనమునకు
శాకధాన్యాదులను పానమునకు నీళ్లను నీ దాసులమగు మాకిప్పించి, దయచేసి పది దినముల వరకు మమ్మును
పరీక్షింపుము. 13 పిమ్మట మా ముఖములను, రాజు నియమించిన భోజనము భుజించు బాలుర ముఖములను
చూచి నీకు తోచినట్టుగాని దాసులమైన మాయడల జరిగింపుము. 14 అందుకతడు ఈ విషయములో వారి మాటకు
సమ్మతించి పది దినములవరకు వారిని పరీక్షించెను. 15 పది దినములైన పిమ్మట వారి ముఖములు రాజు భోజనము
భుజించు బాలురందరి ముఖముల కంటె సౌందర్యముగాను కళగాను కనబడగా 16 రాజు వారికి నియమించిన
భోజనమును పానముకొరకైన ద్రాక్షారసమును ఆ నియామకుడు తీసివేసి, వారికి శాకధాన్యాదుల నిచ్చెను. 17 ఈ
నలుగురు బాలుర సంగతి ఏమనగా, దేవుడు వారికి జ్ఞానమును సకల శాస్త్రప్రవీణతయు వివేచనయు అనుగ్రహించెను.
మరియు దానియేలు సకల విధములగు దర్శనములను స్వప్నభావములను గ్రహించు తెలివిగలవాడై యుండెను. 18
నెబుకద్నెజరు తన సముఖమునకు వారిని తేవలెనని ఆజ్ఞ ఇచ్చి నియమించిన దినములు కాగానే నపుంసకుల
యధిపతి రాజు సముఖమున వారిని నిలువబెట్టెను. 19 రాజు వారితో మాటలాడగా వారందరిలో దానియేలు,
హనన్యా, మిషాయేలు, అజర్యా వంటివారెవరును కనబడలేదు గనుక వారే రాజు సముఖమున నిలిచిరి. 20 రాజు

వీరియొద్ద విచారణ చేయగా జ్ఞానవివేకముల సంబంధమైన ప్రతి విషయములో వీరు తన రాజ్యమందంతట
నుండు శకునగాండ్రకంటెను గారడీవిద్య గలవారందరికంటెను పదియంతలు శ్రేష్ఠులని తెలియబడెను. 21 ఈ
దానియేలు కోరెషు ఏలుబడిలో మొదటి సంవత్సరము వరకు జీవించెను.

# Daniel 1

*The captivity of Daniel and his companions.*

1 In the third year of the reign of Jehoiakim king of Judah came Nebuchadnezzar king of Babylon unto Jerusalem, and besieged it.

2 And the Lord gave Jehoiakim king of Judah into his hand, with part of the vessels of the house of God: which he carried into the land of Shinar to the house of his god; and he brought the vessels into the treasure house of his god.

3 And the king spake unto Ashpenaz the master of his eunuchs, that he should bring certain of the children of Israel, and of the king’s seed, and of the princes;

4 Children in whom was no blemish, but well favoured, and skilful in all wisdom, and cunning in knowledge, and understanding science, and such as had ability in them to stand in the king’s palace, and whom they might teach the learning and the tongue of the Chaldeans.

5 And the king appointed them a daily provision of the king’s meat, and of the wine which he drank: so nourishing them three years, that at the end thereof they might stand before the king.

6 Now among these were of the children of Judah, Daniel, Hananiah, Mishael, and Azariah:

7 Unto whom the prince of the eunuchs gave names: for he gave unto Daniel the name of Belteshazzar; and to Hananiah, of Shadrach; and to Mishael, of Meshach; and to Azariah, of Abednego.

*Their refusal to eat the king’s meat.*

8 But Daniel purposed in his heart that he would not defile himself with the portion of the king’s meat, nor with the wine which he drank: therefore he requested of the prince of the eunuchs that he might not defile himself.

9 Now God had brought Daniel into favour and tender love with the prince of the eunuchs.

10 And the prince of the eunuchs said unto Daniel, I fear my lord the king, who hath appointed your meat and your drink: for why should he see your faces worse liking than the children which are of your sort? then shall ye make me endanger my head to the king.

11Then said Daniel to Melzar, whom the prince of the eunuchs had set over Daniel, Hananiah, Mishael, and Azariah,

12Prove thy servants, I beseech thee, ten days; and let them give us pulse to eat, and water to drink.

13Then let our countenances be looked upon before thee, and the countenance of the children that eat of the portion of the king's meat: and as thou seest, deal with thy servants.

14So he consented to them in this matter, and proved them ten days.

15And at the end of ten days their countenances appeared fairer and fatter in flesh than all the children which did eat the portion of the king's meat.

16Thus Melzar took away the portion of their meat, and the wine that they should drink; and gave them pulse.

*Their improvement in wisdom.*

17As for these four children, God gave them knowledge and skill in all learning and wisdom: and Daniel had understanding in all visions and dreams.

18Now at the end of the days that the king had said he should bring them in, then the prince of the eunuchs brought them in before Nebuchadnezzar.

19And the king communed with them; and among them all was found none like Daniel, Hananiah, Mishael, and Azariah: therefore stood they before the king.

20And in all matters of wisdom and understanding, that the king enquired of them, he found them ten times better than all the magicians and astrologers that were in all his realm.

21And Daniel continued even unto the first year of king Cyrus.